క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం శ్రీబాపూజీ రజక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడాల బాల మల్లేషం, ఉపాధ్యక్షుడిగా మామిడాల బాబు, ప్రదాన కార్యదర్శి మామిడాల శంకర్, కోశాధికారిగా భానచందర్‌ను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, మైసయ్య, నర్సింహులు, సోమయ్య, కిష్టయ్య, అంజయ్య, భిక్షపతి, ఎల్లయ్య, నాగరాజు, పెంటయ్య, యాదగిరి, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడిగా మద్దెగల్ల నర్సింహ, ప్రధానకార్యదర్శిగా మంటి శంకర్‌ను నియమిస్తూ జిల్లా బాధ్యుడు నోముల శంకర్ బుధవారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంటి రమేష్, ఆంజనేయులు, లింగస్వామి, బుడిగ సుదర్శన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగునీటి సరఫరాలో ఎవైనా అవాంతరాలు ఏర్పడితే 81255 52012, 9948654763 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నాయకులు

చౌటుప్పల్ : హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో బుధవారం జరిగిన భువనగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కలిశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు పబ్బు రాజుగౌడ్, మొగుదాల రమేష్, చింతల వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చిట్టంపల్లి శ్రీనివాస్, నర్సింహ, గోశిక వినయ్ ఉన్నారు.

చేనేత సహకార సంఘాలకు రుణమాఫీ చేయాలని వినతి

చేనేత సహకార సంఘాలకు రుణమాఫీ చేయాలని కోరుతూ డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్ బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

బీబీనగర్: మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. సీఎంను కలిసి న వారిలో పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, సుర్వి వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో మండలంలోని చందుపట్ల సింగిల్‌విండో చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నాజెం కృష్ణాగౌడ్ తదితరులు కలిశారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల ఉపేందర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలని సీఎం సూచించారని ఆయన తెలిపారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడవయ్య, నాయకులు నేరేడు స్వామి, మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి సహదేవ్, భూష శ్రీశైలం, మార్జోడు సిద్దేశ్వర్, కట్ట సమరసింహారెడ్డి పాల్గొన్నారు.

సుద్దబావి వద్ద చెలరేగిన మంటలు



మంటల్లో దగ్ధమవుతున్న గొర్రెల షెడ్డు

మోటకొండూర్: మండల కేంద్రంలోని సుద్దబావి వద్ద బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అనంతుల మోహన్‌రెడ్డి, పాండురంగారెడ్డిలకు చెందిన వ్యవసాయ పొలాల్లో బుధవారం రాత్రి ప్రమాదశాత్తు మంటలు వ్యాపించాయి. మంటలకు సమీపంలో ఉన్న రెండు గొర్ల షెడ్లు అందులో ఉన్న ఎరువు దగ్ధమైంది. షెడ్లలో మూగజీవులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాల్చి వేసిన సిగరెట్, బీడీల కారణంగానే మంటలు అంటుకుని ఉంటాయని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు.

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ వినియోగించుకోవాలని సీడీపీఓ రేకల స్వరాజ్యం అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీల్లో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు ప్రొగ్రెస్‌కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, సీ ఎచ్ రూప, అంబేద్కర్ నగర్ తదితరులు పాల్గొన్నారు.

పనులు సాగవు.. అవస్థలు తీరవు

- రామన్నపేట రహదారి విస్తరణ పనుల్లో జాప్యం
- రోడ్డుకు ఇరువైపులా అసంపూర్తిగా డ్రైయినేజీ నిర్మాణ పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



అసంపూర్తిగా డ్రైయినేజీ నిర్మాణ పనులు



దుకాణాల ఎదుట ఏర్పాటు చేసుకున్న చెక్కల వంతెన

రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోంది. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా రామన్నపేటను సుందరంగా తీర్చిదిద్దేందుకు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చిట్యాల- భువనగిరి రోడ్డుతో పాటు, సుభాష్ సెంటర్ నుంచి గాంధీ విగ్రహం వరకు గల ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణకు గతేడాది రూ.8.50కోట్లు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం ఏడాదికాలంలో పనులు పూర్తి చేసే విధంగా సదురు కాంట్రాక్టర్ గతేడాది ఆగష్టులో అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. విస్తరణలో భాగంగా సిరిపురం చౌరస్తా నుంచి అంబేడ్కర్ భవనం వరకు మేయిన్‌రోడ్డును విస్తరించి మధ్యలో డివైడర్‌ను నిర్మిస్తున్నారు. సుభాష్ సెంటర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ప్రతిపాదించిన రోడ్డు విస్తరణ పనులను పాత చేపల మార్కెట్ వరకు కుదించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు వరదనీరు పోవడానికి వీలుగా సుభాష్ స్‌రోడ్డుకు ఇరువైపులా డ్రైయినేజీని ప్రతిపాదించి అనుమతులు పొందారు.

నత్తనడకన డ్రైయినేజీ పనులు

మండల కేంద్రంలో రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకిరువైపులా నిర్మి స్తున్న డ్రైయినేజీలు అసంపూర్తిగా దర్శనమిస్తు న్నాయి. సుభాష్ సెంటర్ నుంచి పాత చేపలమార్కెట్ వరకు రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రైయినేజీ నిర్మించే పనులను మార్చి 16న ప్రారంభించారు. మొదట ప్రభుత్వ ఆస్పత్రి వైపు 150మీ పొడవు ఒక మీటరు వెడల్పుతో, 20సెం.మీల వాల్‌తో సీసీ డ్రైన్ నిర్మాణ మొదలు పెట్టారు. పనులు ప్రారంభించి ఇరవై రోజులు దాటింది. ఇప్పటి వరకు ఆస్పత్రి రెండవగేట్ వరకే (సుమారు 60మీటర్లు) నిర్మించారు. పనులు నత్తనడకన సాగుతుండడంతో దుకాణదారులు, కొనుగోలు దారులు అవస్థలు పడుతున్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తడకల వంతెన మీదుగా డ్రైన్‌ను దాటి, అంచున నిలబడి సరుకులను కొనుగోలు చేస్తున్నారు. ఏమాత్రం అదుపు తప్పిన కాలువలో పడే ప్రమాదం ఉంది. ప్రమాదకరంగా ఉన్నటువంటి తడికెల మీద నడవలేక ప్రజలు దుకాణాలకు రావడం లేదని దీంతో గిరాకీలు తగ్గిపోయాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలయినంత త్వరగా పనులు పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇరవై రోజుల క్రితం రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణాల వెంట డ్రైయినేజీ నిర్మాణం కోసం కాలువ తవ్వారు. డ్రైయినేజీ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రజలు తాత్కాలిక తడికెల మీద నుంచి నడవలేక దుకాణాలకు రావడం లేదు. దీంతో గిరాకీ పూర్తి తగ్గిపోయింది. వీలైనంత త్వరగా డ్రైయినేజీ పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం .

– పవన్, దుకాణదారుడు

పనులు వేగవంతం చేస్తాం

“ రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. డ్రైయినేజీ నిర్మాణ పనుల్లో కొంత జాప్యం జరిగింది. డ్రైయినేజీ పనులు వేగవంతం చేస్తాం. గడువుకంటే ముందే పనులు పూర్తవుతాయి.

– రాజశేఖర్, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, రామన్నపేట

రైతు సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



మాట్లాడుతున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

భువనగిరి : రైతు సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ఆనవాలు లేకుండా చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. సీఎం తన భాష, యాసను మార్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నేటికీకి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ ఈ నెల 22న నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పాండు, రామకృష్ణారెడ్డి, యాదగిరి, కర్రె వెంకటయ్య, మల్లేష్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఖలీల్ పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

- ఉన్నతాధికారులకు ఆర్టీసీ ఉద్యోగుల ఫిర్యాదు



ఆర్టీసీ స్థలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఆర్టీసీ స్థలంలో రాత్రికిరాత్రే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వెలిసింది. ఇటీవల ఆర్టీసీ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయబోతున్నారన్న సమాచారం ముందే తెలుసుకున్న ఆర్టీసీ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును అడ్డుకున్నారు. సర్వీస్ రోడ్డు వెంట ఉన్న స్థలంలో సంస్థ ఆధ్వర్యంలో పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేయనున్నారని, బంక్ ఏర్పాటయ్యాక బంకులోకి వచ్చిపోయే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. వేరే ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయితే ఈ నెల 8న రాత్రికి రాత్రే విద్యుత్ సిబ్బంది ఆర్టీసీ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం సమయంలో గమనించిన ఆర్టీసీ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఆర్టీసీ ఉన్నతాధికారుల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. విద్యుత్ అధికారులు స్పందించని పక్షంలో న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం



మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

ఆలేరురూరల్ : కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం అని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలోని కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజలు మోదీ, బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా పేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులవృత్తులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీ నివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీనివాస్, రాఘవేంద్ర, రాజు, రవి, సురేష్, లక్ష్మి, అర్చన, కిషన్, సందీప్ పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం

మోటకొండూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని మాజీ ఏసీపీ బొట్ల కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, స్వామి, పాండురంగారెడ్డి, రవీందర్, ఎల్లేష్, శ్రీధర్‌రెడ్డి, నాగరాజు, మల్ల అశోక్, దండు ఉపేందర్, భూమండ్ల సతీష్ తదితరులు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయుడిని సర్వీస్ నుంచి తొలగించాలి



గుండాల : మాట్లాడుతున్న బట్టుపల్లి అనురాధ

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రధానోపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిని సర్వీస్ నుంచి తొలగించి విచారణ వేగవంతం చేయాలని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి భట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. అనంతరం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అన్నెపర్తి మమత, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రధానోపాధ్యాయుడు బాధ్యతను విస్మరించి మద్యం తాగి విధులకు హాజరై విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం దారుణమన్నారు. తక్షణమే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, మండల కమిటీ సభ్యుడు బి.సత్యనారాయణ, ఎండీ ఖలీల్, బత్తిని భిక్షం, లక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు చేయాలి

మోత్కూరు : గుండాల మండలంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడిగా వ్యవహరించిన అండెం మాధవరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించాలని, పోక్సో కేసు నమోదు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే చిన్నారులపై వికృత చేష్టలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన తీరును సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందన్నారు.

పోరాటాలతోనే హక్కులు సాధించుకోవాలి

భువనగిరిటౌన్ : పోరాటాలతోనే హక్కులు సాధించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాశపాక దయాకర్ ఎర్రోళ్ల లింగస్వామి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దళితులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి



కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

బీబీనగర్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసి ఉంచిన ధాన్యాన్ని స్థానిక సీపీఎం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ కొనుగోళ్లను చేపట్టడం లేదన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. అనంతరం సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు శ్రీరాములు, శ్రవణ్, నర్సమ్మ, గంగమ్మ, లలిత, గణేష్, భాను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



భూదాన్‌పోచంపల్లి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



భువనగిరి రూరల్ : రంజాన్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎడ్ల సత్తి రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మదీనా మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మర్రి నర్సింహారెడ్డి, దారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, మసీదుకమిటీ నాయకులు సయ్యద్ సాధిక్, ఎంఏ షరీఫ్, ఆరీఫుల్లా, సయ్యద్ అజ్జు, సయ్యద్ ఏజాస్, రసూల్, అబ్బాస్, అబ్దుల్ రహీం, అన్వర్, జమీల్, ఇబ్రహీం, హైమద్, నదీమ్, వహీద్, ఫర్హాత్, కృష్ణారెడ్డి, నాగేశ్, ఎడ్ల లింగయ్య, కుమార్, దానయ్య పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలోని ముస్లిం కుటుంబాలకు బుధవారం మాజీ సింగిల్‌విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు ఎండీ. బాబ, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డొంకెన ప్రభాకర్, పాల సంఘం మాజీ చైర్మన్ జిన్న నర్సింహ, అన్నెపు వెంకటేశ్, జిన్న పాండు, అన్నెపు శ్రీశైలం, నకెరకంటి అశోక్, రావుల మహిపాల్, కుచ్చుల భిక్షపతి, పిన్నం సత్తయ్య, నకెరకంటి సుధాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఆలేరురూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలుపొందేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, శ్రీశైలం, వేణు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెరుకు శివయ్య ఆధ్వర్యంలో సుమారుగా 200 మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, పాశం సతి రెడ్డి, కుంభం విద్యా సాగర్ రెడ్డి, గరిసె రవి, కౌకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్, పలుసం సతీష్ , పబ్బు ఉపేందర్ బోస్, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్ : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కృష్ణరాంచౌదరి



మోత్కూరు : చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

చౌటుప్పల్ : చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్‌డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్(టీ-3) ఎంవీ.చారి అన్నారు. బస్‌స్టేషన్ ప్రాంగణంలో బాలాజీ షాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని షాపు యజమాని కృష్ణరాంచౌదరితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు తమ వంతు సహకారం అందించాన్నారు. చలివేంద్రాన్ని ప్రయాణీకులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆనంద్ రావు, విలేజ్ బస్ ఆఫీసర్ బీ.రామచంద్రం, సిబ్బంది యాదయ్య, శ్రీను, నిఖిల్, కృష్ణ, సుగుణమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

పనకబండలో..

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామ చౌరస్తాలో వడ్డేపల్లి లక్ష్మయ్య, వడ్డేపల్లి శంకర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేందాన్ని బుధవారం వడ్డేపల్లి సైదమ్మ, పరశురాములు, రేణు, నరేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూదగాని పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య, బత్తిని శేఖర్, పరమేష్, మహేష్, నవీన్, సురేష్, నవీన్, స్వామి, కుమార్, ధర్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖరరెడ్డి

మోత్కూరు : జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న బీజేపీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖరరెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఎస్‌వీఎం పాఠశాలలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు నాగార్జున్‌రెడ్డి, దొంతి నర్సింహ్మారెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చేకూరి మల్లేషం, ఆరె శ్రీనివాస్, నాయకులు కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, ఎడ్ల రాము, అన్నెపు సత్యనారాయణ, ఏశబోయిన రమణ, గొడుగు చంద్రమౌళి, బత్తుల యాదగిరి, నిలిగొండ మత్స్యగిరి, బయ్యని రాజు, మాశిరెడ్డి, టంగుటూరి వెంకన్న, పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారినే గెలిపించాలి



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

అడ్డగూడూరు : ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారినే గెలిపించాలని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను గెలిపిస్తే మూసీ నది ప్రక్షాళనకు కృషి చేస్తానన్నారు. భువనగిరి పార్లమెంట్‌నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, మండలకార్యదర్శి బుర్ర అనిల్ , వల్లం భట్ల శ్రీనివాసరావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 3న బొడ్రాయి పండుగ

ఆత్మకూరు(ఎం): మే 3నుంచి మండల కేంద్రంలో నిర్వహించనున్న బొడ్రాయి పండుగ నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం గ్రామ అఖిల పక్ష నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 3న విఘ్నేశ్వర పూజ, అభిషేకాలు, రాత్రి శివపార్వతుల కల్యాణం, 4న బొడ్రాయికి జలాభిషేకం, రాత్రి రథోత్సవం, 5న కనకదుర్గమ్మ అమ్మ వారి బోనాల మహోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గుండెగాని అయిలయ్య, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

తండ్రికి సర్పంచ్.. తల్లికి ఎంపీపీ పదవి

- తల్లిదండ్రులకు తనయుడి పదవుల కానుక



తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో బాలకిషన్

రామన్నపేట : రాజకీయంగా తనకు అందివచ్చిన అవకాశాలతో తన తల్లిదండ్రులకు పదవులను కానుకగా అందించాడు ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పూస బాలకిషన్. రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పూస బాలకిషన్ తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ అరంగ్రేటం చేశాడు. గ్రామస్తుల సహకారంతో ధూంధాం సభలను నిర్వహించాడు. 2013లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఇంద్రపాలనగరం బీసీ జనరల్‌కు రిజర్వ్ అయింది. అప్పటికే ఉద్యోగ విరమణ చేసిన తండ్రి పూస బాలనర్సింహను సర్పంచ్ పదవికి స్వతంత్ర్య అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకున్నాడు. అనంతరం 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ అయింది. తన తల్లి బాలమణిని స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టాడు. 600 పైచిలుకు ఓట్ల భారీ మెజార్టీతో ఆమె గెలుపొందింది. ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామా లు, ఎంపీపీపై అవిశ్వాసం ప్రకటించడం, ఆమె రాజీనామా చేయడంతో నూతన ఎంపీపీ ఎన్నిక అనివార్యమైంది. బీసీ మహిళకు రిజ ర్వయిన ఎంపీపీ పదవిని ఈనెల 8న తల్లి పూస బాలమణికి దక్కేలా చేయడంలో సఫలీకృతమయ్యాడు.

నోటి పరిశుభ్రతపై అవగాహన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బీబీనగర్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలోని దంత విభాగం ఆధ్వర్యంలో మండలంలోని కొండమడుగు, బీబీనగర్, జమీలాపేట గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఎ బుధవారం నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం నోటి శుభ్రత ఆరోగ్య నమూనా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అభిషేక్‌ఆరోరా, ముస్కాన్‌కి రాహను, రాహుల్‌నారంగ్, అనురాగ్ నేగి, ప్రణిత, విజయ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన పొలెపాక సత్తమ్మ(68) బుధవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, నాయకులు గడ్డం దశరథ గౌడ్, కోరె భిక్షపతి, కోరె వెంకన్న, నాతి రాజు, రాచమల్ల దుర్గయ్య పాల్గొన్నారు.